# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 108 | వరంగల్ | మంగళవారం, 06 జనవరి 2026 | పేజీలు : 02


# జనగామ జిల్లాకు కేటీఆర్ రాక



- ఎర్రబెల్లి, ముఖ్య నేతల ఏర్పాట్లు పరిశీలన
- నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమం, సభ

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లాకి చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. సోమవారం కేటీఆర్ స్థభాస్థలిని, జనగామ కేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఉపముఖ్యమంత్రి రాజయ్య, జిల్లా ముఖ్య నేతలు బబ్బురి శ్రీకాంత్ గౌడ్, పల్లా సుందర్ రాంరెడ్డి, మండల నాయకులు పరిశీలించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహా సమావేశ నిర్వహించి BRS గెలుపే ధ్యేయంగా పని చేయాలనీ ఇంచార్జ్ లు ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవాలని దయాకర్ రావు పిలుపునిచ్చారు.





# దరఖాస్తుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్**

**పాలకుర్తి వాణి, జనగామ:** జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు ప్రజావాణి లో పలు సమస్యలపై అందచేసిన ఆర్జీలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.








# కలెక్టర్ తో సెంట్రల్ మోడల్ అధికారి సమీక్ష

**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రధాన్ మంత్రి ధన్ ధాన్య యోజన (PMDDKY) అమలు పై కేంద్ర ప్రభుత్వం నియమించిన CNO (సెంట్రల్ నోడల్ ఆఫీసర్ ) పురుషార్థ, IAS(జాయింట్ సెక్రటరీ) సోమవారం వీడియో కాన్ఫరెన్స్ లో ఎంపిక అయిన జిల్లాల కలెక్టర్ లతో సమీక్ష నిర్వహించారు. గతంలో రూపొందించిన 6 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక (Action Plan) మండల స్థాయిలో లక్ష్యాల సాధనపై సమీక్ష చేశారు.




## ట్రైనింగ్ లో చేరిన యువత

జనగామ జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ధ తో LSC (Logistics Skill Council) Redington Foundation (COLTE) సహకారంతో జాబ్ గ్యారెంటీతో కూడిన ఉచిత స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమం కలెక్టరెట్ లో ఏర్పాటు చేశారు. సెలెక్ట్ అయిన 31 మంది యువతీ యువకులు హైదరాబాదులోని విద్యానగర్ నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో సోమవారం శిక్షణలో చేరారు.

## ఆత్మహత్యకు యత్నించిన యువకుడు కాపాడిన పోలీసులు

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** దేశాయిపేట ప్రాంతానికి చెందిన మంద వినోద్ అనే యువకుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా సోమవారం వరంగల్లోని రైల్వే ట్రాక్ పై ఆత్మహత్యకు ప్రయత్నించారు. స్థానికులతో సమాచారం అందుకున్న మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ సంతోష్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ రాధిక సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్యకు సిద్ధపడిన యువకుడ్ని పోలీసులు రక్షించారు. సదరు యువకుడికి పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు. సిపి సన్ ప్రీత్ సింగ్ పోలీసులను అభినందించారు.





# రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**పాలకుర్తి వాణి, జనగామ:** జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా జనగామ రవాణాశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రైవేట్ స్కూల్ బస్సులను రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను డ్రైవర్ లైసెన్స్ లను తనిఖీ చేశారు. స్కూల్ యాజమాన్యాలకు రోడ్డు భద్రతకు సంబంధించిన నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఏ ఎమ్ విఐలు మహేష్ గౌడ్, శ్వేత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# సర్పంచులకు సన్మానం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ జనగామ రూట్ ఆధ్వర్యంలో సోమవారం పాలకుర్తి మండలంలోని తొర్రూరు దుర్గమ్మ ఆలయ ఆవరణలో తొర్రూరు, శాతాపురం సర్పంచ్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పసులాది యాకస్వామి, లోనే శ్రీనివాస్, గోనె కిరణ్, పసులాది యాకయ్య, బక్క అనిత నాగేష్, గుగులోతు రజిత జలంధర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గిరగాని రవి గౌడ్, కార్యదర్శి కసిరబోయిన నరేష్, కోశాధికారి పసులాది శంకర్ లతోపాటు మాజీ అధ్యక్షులు గోనె మహేందర్, మామిడాల కర్ణాకర్, గుగులోతు బాలు, పులి భాస్కర్, అంగడి నర్సయ్య లతోపాటు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# జిల్లా కాంగ్రెస్ కమిటీ పదవి కోసం అడ్డూరి రవీందర్రావు దరఖాస్తు

**పాలకుర్తి వాణి, జనగామ :** జిల్లా కాంగ్రెస్ కమిటీ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాలకుర్తి మండలం విసునూరు గ్రామానికి అడ్డూరి రవీందర్రావు దరఖాస్తు అందజేశారు. ఈ మేరకు పిసిసి . అధ్యక్షులు రాష్ట్ర కిసాన్ సంఘము అధ్యక్షులు అవినాష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకావతి ధనవంతి ల కు జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ పదవి కొరకు శ్రీ అడ్డూరి రవీందర్ రావు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమములో డా. లక్ష్మీనారాయణ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల అధ్యక్షులు గిరగాని కుమార స్వామి గౌడు, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర నాయకుడు ఆదినారాయణ పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం మండల కమిటీ ఎన్నిక

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ ఆదేశాల మేరకు జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రాజు అధ్యక్షతన మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల జనరల్ సెక్రెటరీగా వీరమల్ల రామ కృష్ణ, జాయింట్ సెక్రెటరీగా వీరమల్ల శ్రీకాంత్ ని, ఎన్నుకున్నారు. చంద్రబాబు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం బలోపేతం కొరకు కృషి చేస్తానన్నారు.





Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341